క్లుప్తంగా

నేడు వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం

సారవకోట: మండల కేంద్రంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించను న్నారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సమావేశం ఉంటుందన్నారు.

ఘనంగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం



కొబ్బరి బొండాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

పాతపట్నం: మన దేశంలో కొబ్బరి చెట్టును కల్పవృక్షంగా పిలుస్తారని, కొబ్బరితో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.వైకుంఠరావు అన్నారు. పాఠశాలలో ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎస్.తారక రామారావు కొబ్బరి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కొబ్బరి వినియోగం వల్ల అనేక లాభాలు ఉన్నాయన్నారు. ప్రతీ రైతు కొబ్బరిని పెంచేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

పొందూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలను తాడివలస పీహెచ్‌సీ ఎంఎల్‌హెచ్‌పీ సాయిప్రశాంత్ శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.రామారావు, కళాశాల హెల్త్ క్లబ్ కన్వీనర్ డి.రవి పాల్గొన్నారు.

మండల రీసోర్స్ కో ఆర్డినేటర్‌గా శ్రీనివాసరావు

పొందూరు: గ్రామీణ నీటి సరఫరా విభాగం మండల రీసోర్స్ కో ఆర్డినేటర్‌గా సీహెచ్ శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఆర్డర్ కాపీని ఎంపీడీఓ హరిహరరావుకు శనివారం అందించారు. గతంలో సాక్షర భారత్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహించానని శ్రీనివాసరావు చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

ఎల్.ఎన్.పేట: ఈ నెల 4వ తేదీ నుంచి మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు నిర్వహించటం జరుగుతుందని ఎంఎస్‌ఓ డి.యశోద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో జరిగే కబడ్డీ, ఖోఖో, టెన్నీకాయిట్, వాలీబాల్, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ తదితర పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయలను విద్యార్థులు సంప్రదించి వివరాలు, పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న యువకులు

సారవకోట: మండలంలోని బద్రి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు యువకులు విద్యా సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. బద్రి గ్రామానికి చెందిన తెలుగు ముకుంద, వాన తిరుపతి, అల్లు రవి, డి.రమేష్, వై.రవి, ఎం.చరణ్‌లు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రమాదస్థితిలో విద్యుత్ స్తంభం



కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

సరుబుజ్జిలి: మండలంలోని గిరిజన ప్రాంతమైన వెన్నెలవలస గ్రామంలో విద్యుత్ స్తంభం ప్రమాదస్థితిలో ఉందని గ్రామస్తులు తెలిపారు. ఇదే విషయాన్ని పలుమార్లు సంబంధిత యంత్రాంగానికి ఫిర్యాదులు చేసినా ఫలితం లేదన్నారు. ఏమాత్రం గాలివీచినా స్తంభం ఊగుతుందని, పక్కనే ఇళ్లు ఉన్నాయని గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



పాతపట్నం: మండల కేంద్రంలో మూగ, బధిర విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వైస్ ఎంపీపీ తులసీవరప్రసాద్



బూర్జ: మదనాపురం జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జనహృదయ నేత వైఎస్సార్

- వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి
- రాజన్న విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘన నివాళి

పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల హృదాయాల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్. అపర భగీరథుడిగా, పేదవాడి ప్రాణాలు కాపాడే డాక్టర్‌గా పేరు సంపాదించుకున్నాడు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన ధీరుడు.. సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చిన మహానుభావుడు.. అటువంటి మహామనిషి భౌతికంగా దూరమైనా, ప్రజల మనస్సుల్లో.. తలపుల్లో నిత్యం కదలాడుతూనే ఉంటాడు. శనివారం రాజన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజన్న పేరును స్మరించుకుంటూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

- సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: నరసన్నపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పార్టీ నాయకులు



పాతపట్నం: మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: ఓవర్ బ్రిడ్జి సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: ఆమదాలవలసలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ



జలుమూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: మండల కేంద్రంలోని మహానేత విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, పార్టీ నాయకులు



ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎంపీపీ జ్యోతిలక్ష్మి



మెళియాపుట్టి: మండల కేంద్రంలోని కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: కొత్తూరు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, నాయకులు



పొందూరు: మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు



నరసన్నపేట: ఉర్లాంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు



సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకులు

గడపగడపకూ సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గంగివలసలో గడపగడపకు మన ప్రభుత్వం

పోలాకి: గడపగడపకూ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గంగివలసలో సర్పంచ్ బంకా చక్రధర్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చేయూతనిచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదుకున్నారన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన పథకాలు అమల్లోకి తీసుకువచ్చారన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతికి తావులేకుండా, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముందుకే పాలనను తీసుకువచ్చిన నాయకుడిని ప్రజలు అభిమానిస్తుంటే.. విపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు.

గ్రామంలోని సమస్యలను అక్కడి నాయకులు, కార్యకర్తల ద్వారా తెలుసుకుని గడపగడపకు మన ప్రభుత్వం కోసం ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గంగివలస కాలనీలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన తాగు నీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఈదులవలస, సుసరాం గ్రామాల్లోని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఉషశ్రీ, ఏఓ చిరంజీవి, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, పార్టీ నాయకులు వై.శ్రీధర్ రెడ్డి, పాసిన రమణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నాయకులు



గంగివలస కాలనీలో తాగునీటి కుళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సుసరాంలో మహానేత విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పులి సంచారంపై పుకార్లు!

- ఆందోళన చెందుతున్న ప్రజలు
- అడవిపందులు తిరుగుతున్నట్లు సమాచారం

సరుబుజ్జిలి: మండలంలోని పాలవలస పంచాయతీ పరిధి చినవెంకటాపురం గ్రామం రామినాయుడు చెరువు వద్దకు శనివారం పులివచ్చిందంటూ పుకార్లు వచ్చాయి. దీంతో పెద్దవెంకటాపురం, పాలవలస, రావివలస గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. చినవెంకటాపురం గ్రామానికి చెందిన కొంత మంది పొలం పనుల కోసం వెళుతున్న సమయంలో చెరువు వద్ద దూరంగా పులి కనిపించగా భయంతో ఇళ్లకు వచ్చేశారు. గత నాలుగు రోజులుగా పొలాల్లో అడవిపందులు చొరబడి పంటలను నాశనం చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఇటీవల కాలంలో మండలంలోని పలు ప్రాంతాల్లో పులి పాదముద్రల కనిపించాయి. అడవిపందులను పొలాల్లో చూసిన ప్రజలు పులిగా భ్రమ పడినట్లు తెలుస్తుంది.